జడ్చర్లలో భారీ వర్షం

- రహదారులు జలమయం..నిలిచిన ట్రాఫిక్
- లోతట్టుకాలనీల్లో ఇండ్లలోకి వరద నీరు
- అధికారులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రాజీవ్‌నగర్‌కాలనీలో నిలిచిన వరద నీరు

జడ్చర్లటౌన్, జూన్ 12 : జడ్చర్ల పట్టణంలో కురిసిన భారీ వర్షానికి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. గురువారం మధ్యాహ్నం దాదాపు 2 గంటలకు పైగా కురిసిన వర్షంతో మురుగు కాలువలు పొంగి రహదారులన్నీ జలమయమయ్యాయి. లోతట్టుకాల నీల్లోని ఇండ్లలోకి వర్షపు నీరు చేరడంతో సామాన్లు తడిసిముద్దయ్యాయి. అలాగే రోడ్లపై వర్షపు నీరు చేరడంతో వాహనాల రాక పోకలు ఎక్కడి క్కడ నిలిచి పోయాయి. సిగ్నల్‌గడ్డ నుంచి నేతాజీ చౌరస్తా వైపు వెళ్లే నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై వర్షపు నీరు రవడంతో వాహనాల రాకపోకలకు నిలిచి పోయాయి. వెంటనే జడ్చర్ల సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను నేతాజీ చౌరస్తా నుంచి గాంధీ చౌరస్తా వైపునకు మళ్లించారు. భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలైన మాధవరావు కంపౌండ్ ఏరియా, సాయినగర్, రాజీవ్‌నగర్ కాలనీ, అంబాభవానీ నగర్, వెంకటేశ్వరకాలనీలోకి వరద నీరు చేరింది. దీంతో ఆ ప్రాంతవాసులు ఇండ్ల నుంచి బయటకురాలేని పరిస్థితి ఏర్పడింది. ఊరకుంట చెరువు తూము నుంచి ఒక్కసారిగా వరద నీరు ప్రవహించటంతో పద్మావతి కాలనీ ప్రధాన రహదారి మోకాలోతు వరద నీరు ప్రవహించింది. సర్దార్‌వల్లబాయ్‌పటేల్ నగర్‌లో సొరమ్మ అనే మహిళ నివాసిస్తున్న ఇంట్లో గోడ, పైకప్పు కూలింది. మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డితోపాటు కౌన్సిలర్లతో కలిసి లోతట్టుకాలనీలను సందర్శించారు. వర్షపు నీరు రోడ్లమీదకు రాకుండా కాలువలను శుభ్రం చేయించారు. ఎస్వీపీ నగర్‌కాలనీలో కూలిన ఇంటిని పరి శీలించి బాధితులను సురక్షిత ప్రాంతానికి తరలించారు.

ప్రధాన రహదారిపై చేరిన వరద నీటిలో మునిగిన వాహనాలు

ఎమ్మెల్యే పర్యవేక్షణ

జడ్చర్లలో భారీ వర్షం కురిసిన నేప థ్యంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి వెంటనే పలు ప్రాంతాలను పర్యవేక్షించి పరిస్థితిని సమీక్షించారు. ప్రధానంగా నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై నిలిచిన వర్షం నీటిని తొలగించేందుకు స్వయంగా జేసీబీ ఎక్కి పనులను పర్య వ్షించారు. సత్వరమే రహదారిపై నుంచి వరద నీటిని మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డిని ఆదేశించారు. జడ్చర్ల సీఐ కమలాకర్‌తో కలిసి ఎమ్మెల్యే స్వయంగా ట్రాఫీక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టారు. పట్టణంలోని వరద నీరు సజా వూ వెళ్లేందుకు వాటర్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేయించానని, తొందరలో టెండర్ల ప్రక్రియ పూర్తయి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రారంభమైన పాఠశాలలు

- విద్యార్థులకు పుస్తకాలు, దస్తువులు పంపిణీ

దేవరకద్ర, జూన్ 12 : వేసవి సెల వుల్లో 45రోజులపాటు విద్యార్థులు ఆనందంగా గడిపారు. దీంతో మండల వ్యాప్తంగా గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులు పాఠశాల బాటపట్టారు. వారంరో జులుగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా యులు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికీ ఉపాధ్యాయులు తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా మండలంలోని ఆడవి అజిల్లాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సుందరంగా ఆలంకరించి ప్రతి పాఠశాలల వద్ద మామిడి ఆకుల తోరణాలతో పాఠశాలలను ముస్తాబు చేశారు. విద్యార్థులకు పూలతో ఉపాధ్యా యులు ఘనంగా స్వాగతం పలికారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), జూన్ 12 : పాఠశాలలకు కేటా యించిన సెల వులు ముగియడంతో గురువారం పునఃప్రారం భమయ్యాయి. అడ్డాకుల మండల కేంద్రంతోపాటు తిమ్మాయిపల్లితండా తదితర గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. అదేవిధంగా విద్యార్థులకు ఏకరూప దుస్తువులు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్ డ్డి, ఏఎంసీ చైర్మన్ అంజమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ నారాయణమ్మ, ప్రధా నోపాధ్యా యుడు జ్యోతి, బాలరాజు, లక్ష్మణ్‌గౌడ్, రాములు, భేగం, నారాయణ, అన్వర్ హుస్సేన్, అరుణకుమారి, నర్మద, గాయత్రి పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట మండల కేంద్రంతోపాటు, సూర్తితండా తదితర గ్రామాల్లో గురువారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి కార్యక్రమానికి హాజరై బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట రూరల్, జూన్ 12 : వేసవి సెలవులు ముగియడంతో గురువారం పాఠశాలలు పునఃప్రారం భమయ్యాయి. పేట మండలంలోని జాజాపూర్, కోటకొండ, కొల్లంపల్లి, శేర్నపల్లి, సింగారంతోపాటు అన్నీ పాఠశాలల్లో హాజరైనా విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలను అందజేశారు. అలాగే విద్యార్థులకు ఏకరూప దుస్తులను అంద జేశారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా గురువారం తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ బడుల్లోనే సకల సౌకర్యాల కల్పనతో పాటు మెరుగైన బోధన అందిస్తారన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ ఎంలు, ఉపా ధ్యా యులు పాల్గొన్నారు.

దేవరకద్ర : విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

మరికల్‌లో..

మరికల్, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చేరాలని తపస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని మండల కేంద్రంలో ఎంఈవో మనోరంజనీ గురువారం ప్రారంభించారు. మండలంలో ప్రతి గ్రామంలో ప్రచార రథం తిరిగి మెరు గైన విద్యాకై విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరాలని ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నాగరత్నమ్మ, నాయకులు సురేశ్, శివశంకర్, సురేశ్, రమేశ్, చంద్రశేఖర్, అనిత, నటరాజ్, రంజిత్ పాల్గొన్నారు.

పాఠశాల శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకొందాం

- కేక్‌కట్ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే

జడ్చర్ల టౌన్, జూన్ 12 : బాదేపల్లి బాలుర జెడ్పీ హైస్కూల్ వంద ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి అన్నారు. బాదేపల్లి బాలుర జెడ్పీహైస్కూల్ ఏర్పాటై వంద ఏండ్లు పూర్త యిన సందర్భంగా గురువారం పూర్వ విద్యార్థుల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కేక్‌కట్టింగ్, మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి, గవర్నర్‌తోపాటు మంత్రులను ఆహ్వానించి ఘనంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహించుకుందామన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట జెడ్పీ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరు ధ్‌రెడ్డి హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూని ఫామ్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల కోఆర్డి నేషన్ కమిటీ సభ్యులు రవిశంకర్, కృష్ణ, రమ ణాచార్యులు, ఇబ్రహీం, వెంకటేశ్, బాలకృష్ణ, పరమటయ్య, శ్రీహరి, సంతో ష్‌హారి, బాబర్, ఎంఈవో మంజులాదేవి, హెచ్ఎం చంద్రకళ, కౌన్సిలర్లు, ఉపా ధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర/భూ త్పూర్, జూన్ 12 : అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కటిస్తామని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 330 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అదేవిధంగా భూత్పూర్ మున్సిపాలి టీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలను ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు. అలాగే రావులపల్లి గ్రామంలో గ్రామ స్వరాజ్య స్వచ్ఛంద సంస్థ వారు అందజేస్తున్న కుట్టు మిషన్ల మహి ళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస రావు, నాయకులు అరవింద్ కుమార్ డ్డి, అంజిల్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాంపాండు, హౌసింగ్ శాఖ పీడీ భాస్కర్, తాసీల్దార్ కిషన్, ఎంపీడీవో ప్రభాకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శ

మూసా పేట(అ డ్డాకుల), జూన్ 12 : మండలంలోని గుడిబండలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుడిబండ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు హైదరాబా డ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే సమాచారం అందుకున్నారు. ఆయన స్థానిక నాయకులతో కలిసి మృతుల ఇండ్లకు వెళ్లి వాస రాఘవేంద్ర, వాస పవన్, వాస సాయితేజ మృత డోలకు పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మాజీ జెడ్పీ టీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి కూడా నివాళులర్పించి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాగిరెడ్డి, శ్రీహరి, శెట్టి శేఖర్, విజ య్‌మోహన్ డ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, సత్యానారాయణరెడ్డి, శ్రీనివాసులు, భరత్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన
తేది: 12-06-2025
ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్లయింట్లు (1) శ్రీ కప్పెల బచ్చిరెడ్డి తండ్రి రాంరెడ్డి, వృత్తి: వ్యాపారము, (2) శ్రీమతి కప్పెల సుజాత భర్త: బచ్చిరెడ్డి, వృత్తి: గృహిణి, ఇరువురి నివాసం రాజాపూర్ గ్రామము, రాజాపూర్ మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గార్ల తరఫున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, రాజాపూర్ మండలము, రాజాపూర్ గ్రామంయందలి సర్వే నెం 16/ఈ, విస్తీర్ణములు ఎ.5-00 గుం.ల భూమికి యజమాని అయిన శ్రీ మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్ తండ్రి: మహ్మద్ అబ్దుల్ రావూఫ్, నివాసం: హస్నత్ కాలని, టోలీచౌక్, హైద్రాబాద్ గారి దగ్గర ఇట్టి భూమిని పై కనబరచిన నా క్లయింట్లు కొనుటకు నిర్ణయించుకొని భూ యజమానికి బయానా చెల్లించి భూ విక్రయ అగ్రిమెంట్ పొందియుండిరి. కావున పై కనబరచిన భూమి విషయములో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల వాటికి సంబంధించిన పత్రాలతో యుక్తముగా ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (7) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలియజేయవలెను. నిర్ణయించిన కాలవ్యవధి తర్వాత వచ్చే ఆక్షేపణలను పరిగణనలోనికి తీసుకొనబడవు. అందుకు వారే బాధ్యత వహించవలసి యుండును. ఆక్షేపణలు కాలవ్యవధిలో రాని యెడల ఇట్టి భూమిపై ఎటువంటి ఆక్షేపణలు లేనట్టుగా భావించి కాలవ్యవధి అయిన వెంటనే నా క్లయింట్లు పై చూయించిన భూమిని తమ పేర రిజిస్ట్రేషన్ చేసుకొనగలరు
హద్దులు: తూర్పు: ఎ.పి.శంకర్ గారి భూమి, **పడమర:** ఉడిత్యాల్‌నకు వెళ్ళు రోడ్డు, **ఉత్తరం:** ఎ.లలిత గారి భూమి, **దక్షిణము:** జి.మైసయ్య గారి భూమి.
GOPAL JHAWAR, Advocate
30-141, Venkateshwara Colony, Jadcherla - 509301,
Mahabubnagar Dist. Cell : 9291211196

దరఖాస్తులకు ఆహ్వానం

కృష్ణ, జూన్ 12 : మండలంలోని రైతులు 2025-26 గానూ కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన రైతులు 5 జూన్ 2025 నాటికి భూభారతి (ధరణి) పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సుదర్శన్ గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఇందుకు కావల్సిన ధ్రువ పత్రాలు రైతు భరోసా అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఆయా గ్రామాల ఏఈవోకు జూన్ 20 లోగా అంద జేయాలని పేర్కొన్నారు.

ఫార్మాసిస్టు పోస్టులకు..

నారాయణపేట టౌన్, జూన్ 12 : జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఖాళీగా ఉన్న ఫార్మాసిస్టు పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 23వ తేదీలోగా డీఎంహెచ్‌వో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. వివరాలకు www.narayanpet.telangana.gov.inలో సంప్రదించాలన్నారు.

ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

మక్తల్, జూన్ 12 : మక్తల్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహకార దర్శి సంధ్య అన్నారు. గురువారం మక్తల్ మండల విద్యాధికారిని మండల వనరుల కేంద్రంలో కలిసి తీసిన నియంత్రణ చట్టం అమలు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు పెరిగిపోతున్నాయి తప్ప ప్రభుత్వ నిబంధనల మేరకు నడపడం లేదన్నారు. కార్యక్రమంలో అజయ్, ఆకాశ్, శ్రీను, పవన్ తదితరులు ఉన్నారు.

ఫిట్‌నెస్ లేకుండా రోడ్డెక్కితే వాహనాలను సీజ్ చేస్తాం

స్కూల్ బస్సును తనిఖీ చేస్తున్న అధికారులు

మహబూ బ్‌నగర్, జూన్ 12 : విద్యాసంస్థలు ప్రారం భమైన రోజు నుంచే బస్సుల ఫిట్‌నెస్‌పై విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టామని మహబూబ్‌నగర్ జిల్లా రవా ణాశాఖ అధికారి రఘుకుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిలో మోటార్ వెహికిల్ ఇన్ స్పెక్టర్లు రఘు, వాసుదేవ్ రావులు ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులపై ప్రత్యేక బృందాలతో స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టామన్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో విద్యాసంస్థలకు చెందిన డ్రైవర్లు, యాజమాన్యాలకు విద్యార్థుల భద్రతకు తీసు కోవాల్సిన అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించామని పేర్కొన్నారు. బస్సులు ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోకుండా రోడ్డెక్కితే సీజ్ చేస్తామన్నారు. ప్రతి బస్సుకు ఆర్టీఏ నిబంధనల ప్రకారం ఫిట్‌నెస్‌తోపాటు పోల్యూషన్ సర్టి ఫికెట్, డైవర్‌కు 5ఏళ్లు అను భవం ఉండాలన్నారు.

లారీని ఢీకొన్న కారు

మక్తల్, జూన్ 12 : లారీని కారు ఢీకొన్నడంతో ఓ వ్యక్తి గాయాలైన ఘటన గురువారం మండలంలోని కాచ్వార్ గ్రామలో చోటుచేసుకున్నది. స్థాని కుల కథనం మేరకు మక్తల్ మండలం రామస ముద్రం గ్రామానికి చెందిన వీరేశ్ కారులో గురువారం జక్లేర్ గ్రామం నుంచి మక్తల్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో మక్తల్ మండలం కాచువార్ గ్రామం వద్ద జాతీయ రహదారి 167 పై హైదరాబాద్ నుంచి కర్ణాటక రాష్ట్రం రాయచూరు వైపు వెళ్తున్న లారీని కారు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న వీరేశ్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

ఆలయంలో చోరీ

నారాయణ పేట, జూన్ 12 : పట్టణ శివారులోని యాద్గీర్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవా రం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హుండీ పగల గొట్టి నగదును దోచుకెళ్లారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో ప్రవేశించి హుండీ పగలగొట్టి అందులో ఉన్న సుమారు రూ.4వేలు తీసుకు వెళ్లారు. ఆలయం పైగా భాగంలో ఉండగా ఆలయ పూజారి ఆలయం కింద ఓ గదిలో నివాసం ఉండేవాడు. అయితే బుధవారం ఆయన లేక పోవడంతో గదిలో దొంగ తానానికి ప్రయత్నించి వస్తు వులను చిందర వందరగా వేశారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆలయం పక్కనే ఉన్న వైష్ణోదేవి ఆలయంలో కూడా దొంగతనానికి ప్రయత్నించగా అక్కడ ఏమి దొరక లేదని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్య క్షుడు మనోహర్ గౌడ్ తెలిపారు. అయితే అశో క్ నగర్‌లోని గజ లక్ష్మీ ఆలయంలో కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి ప్రయత్నించినట్లు తెలిసింది.

పౌరహక్కుల దినోత్సవం అంటే పట్టింపులేదా ?

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 12 : పౌర హక్కుల దినోత్సవం అంటే పట్టింపులేదా? ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు అందుబాటులో లేకుండా సాదాసీదాగా నిర్వహించడం ఏంటీ ? మండల స్థాయిలో తాసీల్దార్లు, ఎస్సైలు ఎందుకు హాజరుకావడం లేదంటూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. గురువారం మహబూ బ్‌నగర్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు, బాధితులకు న్యాయం, ఎదు ర్కొంటున్న సమస్యలు, పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల అమలు తీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ మోహన్‌రావు అధ్య క్షు వహించగా ఈ సమావేశానికి చైర్మన్‌తోపాటు కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబా బూనాయక్, లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనాభా ఎక్కువగా ఉందన్నారు. ఎక్కువ సంఖ్యలో వారికి లబ్ధి జరి గేలా చూడాలన్నారు. పౌర హక్కుల దినోత్సవానికి హెడ్‌కానిస్టేబుల్, ఆర్ఐల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తాసీల్దార్, ఎస్సైలు పౌర హక్కుల దినోత్సవానికి హాజరుకావాలన్నారు. ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులతోపాటు దళిత సంఘాలను పిలవాలన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజి ల్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిపి సమీక్షించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం లభించేందుకు సంబంధిత అధికారులు వేగవంత మైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల్లో అవకాశం కల్పించాలని, సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం 26 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు కాగా 6 ఛార్జీషీట్ చేసినట్లు ఎస్పీ జానకి వివరించారు. 20 కేసులు విచారణలో ఉన్నాయని పేర్కొన్నారు. గతేడాది 78 కేసులు నమోదు చేశామని, 71 మందికి రూ.78ల క్షలు పరి హారం చెల్లింపునకు నిధులు రావాల్సి ఉందని అధికారులు కమిషన్ చైర్మన్ దృష్టికి తెచ్చారు. అంతకుముందు కలెక్టరేట్ చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, ఎస్పీ జానకి, అధికారులు పూల బొకేలు అంద జేసి సాదర పూర్వకంగా స్వాగతం పలికారు. సమావేశంలో ఆర్డీవో నవీన్, ఎస్సీ అభివృద్ధి అధికారి సుదర్శన్, డీఈవో ప్రవీణ్‌కుమార్, డీటీడీవో జనార్దన్, ఏఎంవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌ను..

జడ్చర్లటౌన్, జూన్ 12 : జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య గురువారం బాదేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, వస తులు, విద్య బోధనలను గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు అవసర మైన సదుపాయాలను గురించి ఆరా తీశారు. అలాగే విద్యార్థులకు యూని ఫామ్స్, నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో మంజులా డేవి, హెచ్ఎం. చంద్రకళ, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డుల విభజనను సరిచేయాలి

- మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మహ బూబ్‌నగర్ అర్బన్, జూన్ 12 : పట్టణంలోని వార్డుల విభజన శాస్త్రీయంగాలేదని ఒక చోట ఎక్కవ ఓటర్లు ఉండగా.. మరోచోట తక్కువగా ఓటర్లు ఉన్నారని అధికారులు క్షేత్రస్థాయిలో పర్య టించి జరి గిన పొరపాట్లను సరిచేసి ఓటర్ లిస్టును ప్రకటించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం న్యూటౌన్ బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ఇదే విభజన కొనసాగితే భవిష్యత్తులో స్థానిక ప్రజల మనో భావాలు, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు ఓటర్ జాబితాను సరి చేయాలని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్ మాట్లాడుతూ అధికారులు కాంగ్రెస్ నాయకులు ఒక్కదగ్గర కూర్చోని వార్డుల విభజన చేయడం కాదని, అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ వెంకన్న, కౌన్సిలర్లు గణేశ్, అనం తరెడ్డి, రామ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, శర త్ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతాం..

- పేట ఎస్పీ యేగేశ్‌గౌతమ్

ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మక్తల్, జూన్ 12 : మండలంలోని బొందల కుంట గ్రామ స్టేజీ సమీపంలో జాతీయ రహదారి 167పై గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పేట ఎస్పీ యోగేశ్ గౌతమ్ గురువారం ఉదయం పరి శీలించారు. ప్రమాదా ల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు మెరు గైన వైద్య చికిత్సలు అందించి వారిని సురక్షితంగా వారు ఇళ్లకు చేరుకునే వి ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమా దం జరిగిన ఘటన స్థలాన్ని ఆయన నిశితంగా పరి శీలించి విలేకరులతో మాట్లాడారు. మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజీ వద్ద తెల్లవారు జామున 165 జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వచ్చిన వోల్వో బస్సు ఢీకొనడంతో అందు లో ప్రయాణిస్తున్నటువంటి 18మంది ప్రయా ణీకులకు గాయాలయ్యాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వా రిని వెంటనే మక్తల్ ప్రభుత